

# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 13-08-2022 సంపుటి : 03 సంచిక : 312 పేజీలు : 4 వెల : రూ 3-00

# అన్ని స్కూళ్లకు ఇంటర్నెట్ : సీఎం జగన్



తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యాశాఖపై సమీక్ష చేపట్టారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సీఎస్ సమీర్‌శర్మ, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ మేరకు స్కూళ్ల నిర్వహణ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం జగన్ ఆదేశించారు. స్కూళ్లకు ఎలాంటి మరమ్మత్తు వచ్చినా వెంటనే బాగు చేసే విధానం ఉండాలన్నారు. అదే సమయంలో అన్ని స్కూళ్లకు ఇంటర్నెట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం జగన్ స్పష్టం చేశారు.వచ్చే ఏడాది విద్యాకానుక కింద అందించే వస్తువులను ఏప్రిల్ చివరినాటికే సిద్ధం చేయాలన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులను వెంటనే ప్రొక్యూర్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి తరగతి గదిలో డిజిటల్ బోధన కోసం టీవీ ఏర్పాటుపై కార్యాచరణ సిద్ధం చేయాలని, దశలవారీగా డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ సూచించారు.నాడు నేడు కింద పనులు పూర్తిచేసుకున్న స్కూళ్లలో నిర్వహణ బాగుండాలి, దీనికోసం ఎస్‌ఓపీలను రూపొందించాలిఒక ప్రత్యేక అధికారికి స్కూళ్ల నిర్వహణ బాధ్యతలు అప్పగించండిస్కూళ్లకు కల్పించిన సౌకర్యాల నిర్వహణ విషయంలో ఎక్కడ ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే మరమ్మతులు నిర్వహించేలా విధానం ఉండాలి వచ్చే సమీక్షా సమావేశం నాటికి దీనికి సంబంధించిన విధి విధానాలు రూపొందించాలన్న సీఎంఒక ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కూడా రూపొందించాలని సీఎం ఆదేశాలుఅన్ని స్కూళ్లకూ ఇంటర్నెట్ సదుపాయం కల్పించాలన్న సీఎంఅత్యుత్తమ బోధనకు ఇది దోహదపడుతుందన్న సీఎంస్కూళ్లకు కాంపౌండ్ వాల్స్ తప్పనిసరిగా ఉండాలి, వీటిపై దృష్టిపెట్టాలి

# సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీడీవోల సంఘం



అమరావతి: దాదాపు 25 ఏళ్లుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న 237 మంది ఎంపీడీవోలకు డిప్యూటీ సీఈవోలుగా, డీడీవోలుగా ఒకేసారి పదోన్నతి కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. రెండు దశాబ్దాలుగాపైగా ఎంపీడీవోలు చూసిన ఎదురుచూపులను సీఎం జగన్ ప్రభుత్వం నిజం చేయడంతో వారు ఆనందంలో మునిగితేలుతున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు ఎంపీడీవోల సంఘం ప్రతినిధులు. ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి, ఎంపీడీవోల సంఘం అధ్యక్షుడు వై.బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి జీవీ.నారాయణరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ కేఎన్‌వీ.ప్రసాదరావు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరావులు ఉన్నారు. తమకు పదోన్నతులు కల్పించినందుకు వీరంతా సీఎం జగన్‌ను సన్మానించారు.అనంతరం ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. 'ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎంపీడీవోలకు పదోన్నతులను సీఎం జగన్ ఇచ్చారు. కొత్తగా 51డీఎల్డీవో పోస్టులు సృష్టించి ఏప్రిల్ లో పదోన్నతులు ఇచ్చారు. జిల్లాల విభజన ప్రక్రియ వల్ల ఏప్రిల్ ఎంపీడీవోలకు పదోన్నతులు ఇవ్వలేకపోయారు. వెంటనే ఎంపీడీవోలకు పదోన్నతులు ఇవ్వాలని ఇటీవలే సీఎం ఆదేశించారు.నిన్న అర్హత కల్గిన ఎంపీడీవోలకు పదోన్నతులు కల్పిస్తూ వ్యక్తిగతంగా అన్ని జిల్లాలకు నిన్న ఆదేశాలు పంపారు.పదోన్నతులు కల్పించినందుకు సీఎం జగన్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపాం.గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీలకు అవకాశం కల్పించాలని సీఎం ను కోరాం. అందుకు సీఎం జగన్ అంగీకరించారు' అని తెలిపారు.

# ఆదర్శ నగరంగా రూపుదిద్దుతాం: మేయర్, ఎమ్మెల్యే

**1, 3, 4వ వార్డుల్లో రూ.87.17 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం**

**2వ డివిజన్ నూతన కార్యాలయం ప్రారంభం? హాజరైన మేయర్, ఎమ్మెల్యే, కమిషనర్**

కర్నూలు నగరాన్ని రాష్ట్రంలో ఆదర్శ నగరంగా రూపుదిద్దుతామని కర్నూలు నగర మేయర్ బి.వై. రామయ్య, నగర ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ మరొసారి స్పష్టం చేశారు. 1వ వార్డు కురవ వీధి, కందేరి వీధి, చితాంబరావు స్ట్రీట్ లలో రూ.49.28 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలకు, 3వ వార్డు పూల బజార్, సగ్మండి ప్రాంతాలలో రూ.18.5 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలకు శంకుస్థాపనలు చేశారు.3వ వార్డు బండి మెట్టలో రూ.9.99 లక్షలతో నిర్మించిన 2వ డివిజన్ సానిటరీ కార్యాలయాన్ని ప్రారంభించారు.అలాగే 4వ వార్డు కుమ్మరిగిరిలోని నగర పాలక సంస్థ పాఠశాలలో రూ.9.40 లక్షలతో భవన మరమ్మతులకు, మొత్తం రూ.87.17 లక్షల పనులకు మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, కమిషనర్ ఏ.భార్గవ్ తేజ భూమిపూజ





చేశారు.ఈ సందర్భంగా మేయర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి క్లిన్ స్విప్ గా పట్టంకట్టిన జిల్లాలో అతిపెద్ద కర్నూలు జిల్లానేనని, అందుకే సిఎం కర్నూలుకు న్యాయరాజధాని ఇచ్చి న్యాయం చేశారన్నారు.కర్నూలు ప్రజల నమ్మకాన్ని వైయస్ఆర్ సిపి ప్రభుత్వ ప్రతినిధులంతా నిలబెట్టుకుంటున్నామని, రానున్న రోజుల్లో కూడా సిఎం జగనే అన్నారు.జిల్లాలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని, దీన్ని చూసి ఓర్వలేకే టిడిపి, పచ్చ మీడియా ప్రతిరోజూ కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యులు అర్షియా ఫర్హీన్, గాజుల శ్వేతరెడ్డి, కార్పొరేటర్లు షాజహాన్, పి.షాషావలి, జుబేర్, యూనూస్, నిలోఫర్, కో-అప్షన్ మెంబర్ నయిం పాషా, ఎస్.ఈ. శేషసాయి, డిఈఈ షాకిర్, ఏఈ దినేష్, నాయకులు ఖాదర్ బాష, రియజ్ బాబా, హకీం, ఆదిమోహన్ రెడ్డి, సానిటేషన్ ఇంస్పెక్టర్లు వలి, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు ఏపీ గవర్నర్ ఘన సత్కారం



విజయవాడ: సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో విజయవాడలో శుక్రవారం నిర్వహించిన 'ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు'లో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి కుటుంబసభ్యులను గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఘనంగా సన్మానించారు. భారత జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య మనుమరాలు సుశీల, స్వాతంత్ర సమరయోధులు కోపల్లె హనుమంతరావు మనుమడు హనుమంతరావు, కాకాని వెంకటరత్నం మనుమడు కాకాని విజయ్ కుమార్, అయ్యదేవర కాళేశ్వరరావు మనుమడు ఇవటూరి కృష్ణకుమార్.. చింతకాయల బుల్లమ్మ, సత్యనారాయణ దంపతుల కుమారుడు చింతకాయల చిట్టిబాబు, పసల కృష్ణమూర్తి అంజలక్ష్మి మనవరాలు భోగిరెడ్డి ఆదిలక్ష్మి, పెనుమత్స సుబ్బన్న భార్య శ్యామలను గవర్నర్ ఘనంగా సత్కరించారు.పింగళి వెంకయ్య.. పింగళి వెంకయ్య 1876 ఆగస్టు 2న మచిలీపట్నం సమీపంలోని భట్లపెనుమర్రులో జన్మించారు. 1947లో స్వాతంత్ర్యం సాధించడానికి ముందు భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నవారంతా వివిధ జాతీయ జెండాలను ఉపయోగించేవారు.. కృష్ణాజిల్లాకు చెందిన పింగళి వెంకయ్య జాతీయ జెండా రూపొందించి మహాత్మా గాంధీ విజయవాడ పర్యటనలో వారికి అందించారు. "పింగళి వెంకయ్య వ్యవసాయవేత్త, మచిలీపట్నంలోనూ విద్యాసంస్థను స్థాపించిన విద్యావేత్త. 1963లో పేదరికంతో మరణించారు.2009 లో పింగళి స్మారకార్థం ఒక పోస్టల్ స్టాంప్ విడుదల చేశారు. అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న అందించాలని కేంద్రాన్ని కోరుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్రానికి లేఖ రాసారు. రాష్ట్రంలో 75 వారాల పాటు జరిగే "ఆజాదీ కా అమృత్ మహోత్సవం" ప్రారంభోత్సవం సందర్భంగా గంటూరు జిల్లా మాచర్లలో నివసిస్తున్న దివంగత వెంకయ్య కుమార్తె ఘంటసాల సీతామహాలక్ష్మిని సీఎం జగన్‌మోహన్ రెడ్డి సన్మానించారు. వారి మనుమరాలు సుశీలను గవర్నర్ నేడు ఘనంగా సత్కరించారు.


# ప్రియాంకకు పార్టీ బాధ్యతలు...



న్యూఢిల్లీ, ఆగస్టు 12, కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికకు సమయం ఆసన్నమవుతోంది. షెడ్యూల్ ప్రకారం ఆగస్ట్-సెప్టెంబర్ మధ్య కాలంలో ఈ ప్రక్రియ పూర్తికావాలి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో హస్తం పార్టీ ఓటమి తర్వాత రాహుల్ గాంధీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకున్నారు. అప్పటినుంచి(మూడేళ్లుగా) సోనియా గాంధే తాత్కాలిక అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ మళ్లీ పార్టీ పగ్గాలు చేపడతారా లేక మరెవరైనా తెర మీదికి వస్తారా అనేది అర్థంకావట్లేదు.పార్టీ చీఫ్‌గా మరోసారి వ్యవహరించేందుకు రాహుల్ గాంధీ ఏమాత్రం ఆసక్తి చూపట్లేదని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. పదవి నుంచి వైదొలిగినప్పుడే ఆయన ఓ కీలక ప్రకటన చేశారు. తాను గానీ తన కుటుంబ సభ్యులు గానీ భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్‌గా ఇంకోసారి పగ్గాలు చేపట్టబోమని తేల్చిచెప్పారు. కానీ రాహుల్ గాంధీ అలా అన్న కొద్ది రోజులకే ఆయన తల్లి సోనియా గాంధీ తాత్కాలిక అధ్యక్షురాలిగా పార్టీ బాధ్యతలను స్వీకరించారు.కాబట్టి ఇప్పుడు కూడా చివరి నిమిషం దాక ఏం జరుగుతుందో ఎవరికీ తెలియట్లేదని గాంధీ కుటుంబ సన్నిహితులు సైతం పేర్కొంటున్నారు. భారత్ జోడో యాత్రను లీడ్ చేస్తానని చెబుతున్న రాహుల్ గాంధీ పార్టీ హైకమాండ్‌గా మాత్రం ఉండబోనని పదే పదే చెబుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల పలువురు కాంగ్రెస్ పార్టీ ఎంపీలు రాహుల్ గాంధీని పార్టీ అధ్యక్ష పదవి అధిరోహించాలని కోరినా ఆయన సుముఖత వ్యక్తం చేయలేదని సమాచారం.సోనియా గాంధీ తాత్కాతిక అధ్యక్షురాలు కాకముందే రికార్డ్ స్థాయిలో 20 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. రాహుల్ గాంధీ ఏడాదిన్నరకు పైగా అధ్యక్షుడిగా పార్టీని నడిపారు. మోతీలాల్ నెహ్రూ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ (నలుగురి) మొత్తం పదవీ కాలంతో పోల్చినా సోనియా గాంధీ, రాహుల్ గాంధీలే (ఇద్దరే) ఎక్కువ కాలం ప్రెసిడెంట్ పోస్టులో ఉండటం గమనార్హం.అయినప్పటికీ మరోసారి గాంధీ కుటుంబీకులే (ప్రియాంక గాంధీ వాద్రా సహా ఎవరైనా ఒకరు) అధ్యక్ష హోదాలో ఉండాలని విజ్ఞప్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులంతా సిద్ధంగా ఉన్నారు. ఒక వైపు అధికార పార్టీ బీజేపీ నేతలు వారసత్వ, కుటుంబ రాజకీయాల పేరుతో కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తున్నారు. మరో వైపు 2024 జనరల్ ఎలక్షన్లు సమీపిస్తున్నాయి. దీంతో గాంధీ ఫ్యామిలీ మెంబర్స్‌లో ఒకరు అధ్యక్ష కుర్చీలో కూర్చోకపోతే కష్టమని కేడర్ మొత్తం భావిస్తోంది.రాహుల్ గాంధీ ససేమిరా అంటుండటంతో ఆయన కుటుంబానికి సన్నిహితంగా, విధేయులుగా ఉండే కొందరి పేర్లు ప్రచారంలోకి వస్తున్నాయి. ఇప్పటికే కీలక పదవుల్లో ఉన్న పలువురి పేర్లు, సామాజికంగా వెనకబడ్డ వర్గాల్లోని కొందరు నాయకుల పేర్లు పార్టీ అధ్యక్ష పదవికి అడపాదడపా వినిపిస్తున్నాయి. కానీ అవి వాస్తవ రూపం దాల్చే సూచనలు కనిపించట్లేదంటూ రాజకీయ పరిశీలకులు కొట్టిపారేస్తున్నారు. పార్టీ పగ్గాలు చేపట్టేందుకు రాహుల్ గాంధీ ఆఖరి నిమిషంలోనూ ఒప్పుకోకపోతే ప్రెసిడెంట్ ఎలక్షన్ మరింత ఆలస్యం కావొచ్చని అంచనా వేస్తున్నారు.

# ఉచితంగా హామీలపై సుప్రీం...

## ఆలోచనలో రాజకీయ పార్టీలు



న్యూఢిల్లీ, ఆగస్టు 12, ఎన్నికల వేళ అధికారం కోసం రాజకీయ పార్టీలు ప్రజలకు ఇచ్చే ఉచిత హామీలను వ్యతిరేకిస్తూ బీజేపీ నేత అశ్విని ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దానిపై విచారణ సందర్భంగా సీజేఐ ఎన్వీ రమణ నేతృత్వంలోని బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. ఉచిత హామీలు ఇచ్చిన రాజకీయ పార్టీల గుర్తింపును రద్దు చేయడం అప్రజాస్వామికం అవుతుందని పేర్కొంది. అదే సందర్భంలో ఉచిత హామీలకు, సంక్షేమ పథకాలకు తేడా ఉందని స్పష్టం చేసింది. ఉచిత హామీలు దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయి. కానీ.. సంక్షేమ పథకాలు పేదలకు ఆసరాగా నిలుస్తాయని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. ఉచిత హామీలు ఇచ్చాయని రాజకీయ పార్టీల గుర్తింపును రద్దు చేయలేమని, దీనిని పరిశీలిస్తామని సుప్రీంకోర్టు పేర్కొంది. రాష్ట్రాల మీద 15 లక్షల కోట్ల రూపాయల అప్పులు ఉన్నాయన్నారు పిటిషనర్ తరఫు న్యాయవాదులు. ఉచిత హామీలను కట్టడి చేయాలి. దానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలిపేందుకు నిపుణుల కమిటీని నియమించాలని సుప్రీంకోర్టు సూచించింది. దీనికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఉచితాలు, ప్రజా సంక్షేమం వేరని.. అయితే, ప్రజల సంక్షేమం, ఆర్థిక పరిస్థితులపై సమతుల్యత ఉండేలా చూసుకోవాలంటూ సర్వోన్నత న్యాయస్థానం ఈ సందర్భంగా అభిప్రయాపడింది. అనంతరం తదుపరి విచారణను ఆగస్టు 17కు వాయిదా వేశారు.మరోవైపు, పేదలకు ఉచిత పథకాలను రద్దు చేసేందుకు ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఆరోపించారు. స్వతంత్ర భారతంలో తొలిసారి కేంద్రం దివాలా తీసింది. సామాన్యుడు వాడే ప్రతి వస్తువుపై ట్యాక్స్ వేశారు. ఉపాధి హామీ పథకం నిధుల్లో కోత విధించారు అని కేజ్రీవాల్ విమర్శించారు. రైతులు, ఉద్యోగులు, సైనికులకు ఇవ్వడానికి కేంద్రం దగ్గర డబ్బులు లేవన్నారు.ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న గుజరాత్‌లో కేజ్రీవాల్ ఇస్తున్న హామీలను మోదీ పరోక్షంగా విమర్శించిన సంగతి తెలిసిందే. కొన్ని పార్టీలు పెట్రోల్, డీజిల్ కూడా ఫ్రీగా ఇస్తామని నమ్మిస్తాయన్నారు మోదీ. దాంతో కేజ్రీవాల్ రియాక్ట్ అయ్యారు. గుజరాత్‌లో 300 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్, మహిళలకు ప్రతి నెలా వెయ్యి రూపాయలు వంటి హామీలను కేజ్రీవాల్ ఇచ్చారు.

# సంపాదకీయం

శనివారం 13-08-2022

## బ్యాంకులను మోసం చేసిన వారి సంగతేంటీ

అదుగో అరి భయంకరుడు కట్టబ్రహ్మన్నా..అది వీర పాండ్య వంశాంకురా సింహ గర్జన.. అంటూ పెద్ద ఎన్టీఆర్ మేజర్ చంద్రకాంత్ చిత్రంలో ఆవేశంగా నటిస్తుంటే ఇంతకంటే దేశబత్తి ఎవరుకుంటదిరా బావా! అనుకున్నారంతా! అల్లూరి గర్జన కృష్ణ గొంతులో విని ఈడ్రా మొనగాడంటే.. అన్నారంతా. దేశభక్తిని సరిగ్గా ఆజాదీ కా అమృతోత్సవ్ సమయంలోనే విపరీతంగా ప్రచారం చేస్తోంది మోడీ ప్రభుత్వం. ఎందుకంటే బీజేపీవారి దేశభక్తి అనన్యసామాన్యం. ఎవ్వరికీ ఉండడానికి వీల్లేదు. వారి ప్రేమ ఎల్లలు దాటిపోయింది. అయినా అలా వెళ్లిన వారు తిరిగి వస్తారనే భ్రమలో పెట్టి దేశానికి మాత్రం దేశభక్తి గీతాలను పెద్ద ఎల్పీలోనే వినిపిస్తున్నారు బీజేపీ నేతలు. స్వాతంత్ర్య సమరంలో ఫలానా ఆయన గాంధీగారు అడగ్గానే ఇంట్లో బంగారమంతా ఇచ్చేశాడట, ఒకామె ఏకంగా పుస్తెలే తీసిచ్చేసింది. కథలు కథలుగా అనాదిగా చెప్పుకుంటున్న ఇలాంటి సంఘటనలు కోకొల్లలు. కానీ తాజాగా బీజేపీ మాత్రం ఇక్కడ బ్యాంకుల నుంచి కోట్లు రుణాల రూపంలో కొల్లగొట్టి దేశ సరిహద్దు దాటేసిన దేశ భక్తులను వదిలే స్తోంది. అలా ఇక్కడ సంపద దోచుకుని పరారైన 'దేశభక్తు'లలో మోడీగారి గుజరాత్ సంబంధీకులే అత్యధికులు కావడం గమనార్హం. ఇంతకీ వీరు ఎలగబెట్టిందేమిటయ్యా అంటే ఇక్కడి వంటింట్లో పోపుల డబ్బాలో చిల్లరతో సహా బ్యాంక్ మేనేజర్ల జేబుల్లో వందరూపాయలతో సహా అమాంతం లాక్కుపోయి విదేశాల్లో సరదాగా కాలం గడుపుతున్నారు. వారికి ఇక్కడికి రావడం బొత్తిగా ఇష్టం లేద?. విజయ్ మాల్యా, మొహుల్ చోక్సీ, నీరవ్ మోడీ వంటివారు అక్కడే కులాసాగా జీవితాంతం ఉండాలను కుంటున్నారు. ఎందుకంటే ఇక్కడ బ్యాం కులు, జనాల సొమ్ము చక్కగా అక్కడ విందులు వినోదాలకి సరిపోతుంది. ప్రత్యేకించి అక్కడ ఏ ఉద్యోగం చేయక్కర్లేదు. చదువు కోసం విదేశానికి వెళ్లిన కుర్రాడు మాత్రం ఓ పూట చీపురు పట్టుకుని రోడ్డూడిచే పని చేస్తున్నాడు. పార్లమెంటులో, బయటా ఈ ఆధునిక దేశభక్తుల బాగోతం గురించి ప్రభుత్వాన్ని, ఎంపీలను ప్రజలు నిలదీస్తున్నారు. కానీ వారికి చీమ కుట్టినట్టయినా లేదు. కాబోతే, అప్పుడే మత్తు నుంచి తేరుకున్నట్టు తోచిన సమాధానం ఇచ్చి ఊరుకుంటున్నారు. కాకుంటే జ్యోతిష్యుడి దగ్గరికి వెళ్లి చిలక జ్యోసం లో ప్రశ్ని స్తామంటున్నారు. అంతే తప్ప వారిని కనీసం ముంబయి కూడా తీసుకురాలని పరిస్థి తుల్లో ప్రభుత్వం ఉంది. మన దేశం, మన వ్యాపారులు, మన పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు అంటూ భారీ ప్రసంగాలు చేస్తుండే ప్రధాని మోదీ అనేక పర్యాయాలు విదేశీ పర్యటనలకు వెళ్లారే గాని ఎక్కడో ఒకచోట వీరిని గురించి వాకబు చేయలేదు. అంటే మనోడు. మనూరోడు అనే భావన పాపం ఆయన్ను కట్టేస్తోంది. ఆయనమాత్రం ఏం చేస్తాడు. ఎంతయినా ప్రాంతీయాభిమానం. ఆయనకు దేశభక్తి ప్రజలకు ప్రచార సామ గ్రి కానీ నిజానికి ఇలాంటి వారని లాక్కొచ్చి పోలీస్ స్టేషన్లో పడేసి ఉతకాలన్న పట్టు దల ఏమాత్రం లేదు. అది దేశభక్తి అనిపించుకోదు. ఇది దేశానికి పట్టిన దౌర్భాగ్యం. బ్యాంకులను మోసం చేయడం ఎంత తేలిక అన్నది నీరవ్ మోడీ లాంటివారు నిరూపించారు. ఇటువంటి వారిని దేశానికి లాక్కొచ్చి వారు దోచేసిన సొమ్మును కక్కిస్తే దేశ ఆర్థిక కష్టాలు చాలా వరకూ గట్టెక్కుతాయి. మోడీ ఎన్నికల ప్రచారంలో విదేశాలలో మూలుగుతున్న మన వారి నల్లడబ్బును వెనక్కు రప్పించి పేదలకు పంచేస్తామని ఎంతో ఘనంగా వాగ్దానం చేశారు. ఆ తరువాత ఎందుకో మరి అక్కడి సొమ్మును వెనక్కు తీసుకుకోవడం సంగతి అటుంచి.. ఇక్కడ నుంచి తన రాష్ట్రం వారు సొమ్ము దోచుకుని విదేశాలకు పారిపోతున్నా చూస్తూ ఊరుకున్నారు. ఎంతైనా దేశ భక్తి కదా? ప్రభుత్వమే ఇక్కడి బ్యాంకులను మోసగించి విదేశాలకు పారిపోయిన వారి జాబితా విడుదల చేసింది. ఆ జాబితాలో ఉన్న 28 మందిలో ఒక్క విజయ్ మాల్యాను మినహాయిస్తే మిగిలిన 27 మందీ గుజరాతీ యులే కావడం కాకతాళీయమంటే నమ్మి తీరాలి మరి. ఇంతకీ వీరు దోచేసి తీసుకుపోయిన సొమ్ము ఎంతో తెలుసా అక్షరాలా పది ట్రిలియన్ డాలర్లు.

## రోడెక్కిన వైసీపీ వ్యవహారం

ఒంగోలు, ఆగస్టు 12, ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ వ్యవహారాలు వీధికెక్కాయి. ఎమ్మెల్యే అన్నా రాంబాబు వర్సెస్ ద్వితీయ శ్రేణి నేతలుగా పరిస్థితి మారిపోయింది. అంతర్గత కుమ్ములాటలు ఎక్కువయ్యాయనే ప్రచారం జరుగుతోంది. సీఎం జగన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఇప్పటి వరకు ప్రారంభించలేదట. ఈవ్యవహారం తేలకుండా గడప దాటనని..గడప గడపకు వెళ్లనని భీష్మించుకు కూర్చున్నారని టాక్. దీంతో అధిష్టానం సీరియస్ అయ్యిందట. రాంబాబు?వైసీపీలో చేరి రాష్ట్రంలోనే సీఎం జగన్ తర్వాత అత్యదిక మెజారిటీతో గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. నియోజకవర్గంలో పరిస్థితులు భిన్నంగా మారిపోయాయని తెలుస్తోంది. ద్వితీయ శ్రేణి నేతలు ఎవరూ ఎమ్మెల్యే మాట వినే పరిస్థితి లేకపోవటంతో సీఎం జగన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కూడా ఎక్కడా నిర్వహించలేదట. దీనిపై హైకమాండ్ సీరియస్ కావటంతో సీఎంతో మాట్లాడాకే గడపగడపకు వెళ్తానని ఎమ్మెల్యే ప్రకటించటం..ముందు కార్యక్రమం ప్రారంభించాకే వచ్చి మాట్లాడాలని.. అప్పటి వరకూ నో అపాయింట్మెంట్ అని సీఎం జగన్ తేల్చి చెప్పటం జరిగిపోయాయట.ఇక?సమస్యను పరిష్కరించాలని బాల్‌ను పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కోర్టులో వేశారు ఎమ్మెల్యే అన్నా రాంబాబు. సమస్యను పరిష్కరించేందుకు రంగంలోకి దిగిన బాలినేని హైదరాబాద్‌లోని తన నివాసంలో గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేశారట. నియోజకవర్గంలోని 70 మంది నేతలను బాలినేని పిలిచారు. కార్యక్రమానికి దాదాపు అరవై మంది వరకూ ముఖ్య నేతలు హాజరయ్యారట. ఎమ్మెల్యే వ్యతిరేక వర్గం వారంతా ఒకే చోట చేరటంతో బాలినేని ఇంటి వద్ద హైడ్రామా నడిచిందట. ఎమ్మెల్యే అనుకూల..ప్రతికూల వర్గాలు బాలినేని ఎదుటే రెండు వర్గాలు వాగ్వాదానికి దిగాయని టాక్. బాలినేని ముందుగా అనుకున్నట్లుగా అందరినీ కూర్చోబెట్టి మాట్లాడకుండా మండలాల వారీగా సమీక్షించారని వినికిడి. అర్ధరాత్రి వరకూ సమీక్ష చేశారట. విభేదాలు పక్కన పెట్టి గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమంలో అందరూ పాల్గొనాల్సిందేనని స్పష్టంచేశారట బాలినేని. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు మొదటి నుంచి వైసీపీలో ఉన్న వారిని కాకుండా తనతో పాటు టీడీపీ నుంచి వచ్చిన వారిని ప్రోత్సహిస్తున్నారని ఫిర్యాదు చేశారట ఎమ్మెల్యే వ్యతిరేక వర్గీయులు. ఎమ్మెల్యే అన్నా రాంబాబు గతంలో టీడీపీలో ఉండి వైసీపీకి ద్రోహం చేసి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అనుచరులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని బాలినేనికి ఫిర్యాదు చేశారట. గిద్దలూరు, బెస్తవారిపేటలో కీలకమైన పదవుల్లో ఉన్న టీడీపీ నుంచి వచ్చిన నేతల పేర్లను ఆయన దృష్టికి తీసుకువచ్చారని తెలుస్తోంది. దీంతో బాలినేని సాయంత్రం ఎమ్మెల్యే రాంబాబుతో పాటు అందరం కూర్చుని పేస్ టు పేస్ మాట్లాడుకుందామంటూ కార్యక్రమం వాయిదా వేశారట. ఎమ్మెల్యే అన్నా రాంబాబు వచ్చిన తర్వాత రాత్రి తొమ్మిది గంటల నుంచి అర్ధరాత్రి వరకూ సమావేశం కొనసాగిందని సమాచారం. నియోజకవర్గంలోని ద్వితీయశ్రేణి నేతలు, ఎమ్మెల్యే రాంబాబు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. తనను కించపర్చాలనే ఉద్దేశంతో కొందరు పార్టీలోని ప్రత్యర్థులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని..రాంబాబు ఒకింత ఆవేదన వ్యక్తం చేశారని టాక్. ఓ దశలో ఎమ్మెల్యే మద్దతుదారులు..అసమ్మతి నేతల మధ్య వాగ్వాదం పెరగటంతో బాలినేని సీరియస్ కావటంతో అంతా సైలెంట్ అయ్యారట. దీంతో మండలాల వారిగా నేతలను విడివిడిగా పిలిపించుకుని ఎమ్మెల్యే సమక్షంలోనే సమస్యకు పరిష్కారం చూస్తానని హామీ ఇచ్చారట. గడప గడపకు కార్యక్రమంలో అందరూ పాల్గొనాల్సిందేనని వారికి తేల్చిచెప్పారట బాలినేని.

## లంక గ్రామాల్లో మ్యారేజ్ ట్రబుల్స్

కాకినాడ, ఆగస్టు 12, త నెలలో గోదావరి ముంపు దెబ్బ నుంచి ఇంకా సరిగా తేరుకోలేదు.. అప్పుడే మళ్లీ గోదారమ్మ విరుచుకుపడుతుంది.. ఆగస్టులో వర్షాలు, వరదలు ఉంటాయని జులైలో ముహూర్తాలు పెట్టుకున్నా.. కొన్ని పెళ్లిళ్లలకు ఇబ్బందులు తప్పలేదు.. ట్రాక్టర్లపై.. చివరకు పడవలపై మరో ప్రాంతానికి వెళ్లి పెళ్లిళ్లు జరిపించిన ఘటనలు వెలుగు చూశాయి.. ఇప్పుడు.. గోదారమ్మ ముంపే కాదు.. ముహూర్తాలు కూడా ముంచుకొస్తున్నాయి.. పెళ్లిళ్ల సీజన్ కావడంతో.. ఆ తంతు జరిపించడం లంక గ్రామాల వాసులకు సవాల్‌గా మారింది.. ఇళ్లు, గ్రామాలను కూడా వదిలేయాల్సిన పరిస్థితి వస్తుండడంతో.. అసలు పెళ్లిళ్లు జరిపేదెలా అని ఆందోళన చెందుతున్నారు.. గ్రామాల్లోకి బంధువులు వచ్చే అవకాశం లేకపోవడంతో.. లొకేషన్లు మార్చేస్తున్నారు.. ఉన్నంతలో లాగించేస్తున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలతో పాటు.. మరికొన్ని ప్రాంతాల్లో గోదావరి వరద ఉధృతి పెళ్లిళ్లపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది.. ముహూర్తాల సీజన్ కావడంతో లంక గ్రామాల్లో పెళ్లిళ్లకు కష్టాలు మొదలయ్యాయి.. వరద ప్రవాహం మరింత పెరిగితే పెళ్లి చేసే అవకాశం ఉండదని ముందే అప్రమత్తం అవుతున్నారు పెళ్లి పెద్దలు.. గ్రామాల్లోకి బంధువులు వచ్చే అవకాశం లేకపోవడంతో పెళ్లిళ్ల లొకేషన్ మార్చేస్తున్నారు.. ట్రాక్టర్లపై, పడవలపై వధువు, వరులను తీసుకెళ్తున్నారు కుటుంబ సభ్యులు.. ఇక, ఎక్కడకుదిరితేఅక్కడతతంగంముగించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.. ముహూర్తాలు దాటిపోతే ఇబ్బంది అని హడావుడిగా ఏర్పాట్లు చేసి.. పెళ్లిళ్లు చేస్తున్నారు. తాజాగా, రోడ్డుపైనే పెళ్లి కూతురు ముస్తాబు చేస్తున్న వీడియో ఒకటి ఎన్టీవీకి చిక్కింది.. అప్పుడే ట్రాక్టర్ దిగిన పెళ్లి కూతురు, బంధువులు.. రోడ్డుపైనే పెళ్లికూతురుకు తుది మెరుగులు దిద్దుతూ కనిపించారు..

## తమ్ముళ్లలో పొత్తుల టెన్షన్



ఏలూరు, ఆగస్టు 12, ( తెలుగుదేశం పార్టీకి మంచి పట్టున్న నియోజకవర్గాల్లో భీమవరం ఒకటి. అయితే, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భీమవరం నుంచి టీడీపీ పోటీ చేస్తుందా? లేక పొత్తుల్లో ఆ ప్రాంతం వేరే పార్టీ ఖాతాలో పడిపోనుందా అనే సందేహాలు ఆ పార్టీలో మొదలయ్యాయి. ఇది భీమవరం తెలుగు తమ్ముళ్లను నిరుత్సాహంలోకి నెట్టింది. పొత్తులో సీటు పోతే తమ భవిష్యత్తు ఏమిటనేది అర్థంకాని పరిస్థితిలో అయోమయానికి గురవుతున్నారు టీడీపీ నేతలు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భీమవరం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు టీడీపీ మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు. ఇప్పటికే ఆయన ఆ దిశగా పావులు కదుపుతున్నారు. అయితే, ఆయన తెలుగుదేశంలోనే కొనసాగుతారా? లేక మరో పార్టీకి మారుతారా అనేది సస్పెన్స్‌గా మారింది.2009లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికైన పులపర్తి రామాంజనేయులు? 2014లో టీడీపీ తరపున పోటి చేసి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మరో సారి భీమవరం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు పులపర్తి. కానీ? జనసేనతో టీడీపీ పొత్తు పెట్టుకుంటే? భీమవరం నుంచి మరోసారి పవన్ కళ్యాణ్ పోటీ చేసే అవకాశముందనే ప్రచారం జరుగుతుంది. అదే జరిగితే? టీడీపీ తరఫున పులపర్తికి పోటీ చేసే అవకాశం ఉండదు. ఒక వేళ టీడీపీకి జనసేనతో పొత్తు లేకపోయినా? సొంత పార్టీ నేతల నుంచి సీటు కోసం ఆయనకు గట్టి పోటీ ఎదురవుతోంది.భీమవరం టీడీపీ టిక్కెట్ కోసం ఈ సారి హేమాహేమీలు క్యూలో ఉన్నారు. ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి తోట సీతారామలక్ష్మి ఇప్పటికే ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. తనకు గాని, తన కొడుక్కి గాని భీమవరం నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరుతున్నారామె. టీడీపీ అధినేత చంద్రబాబు దృష్టికి సైతం ఈ అంశం వెళ్లింది. అయితే? పొత్తులపై స్పష్టత రాకపోవడం వల్ల సీతారామలక్ష్మికి స్పష్టమైన హామీ లభించలేదట. ఓ వైపు పొత్తులు, సొంత పార్టీలో సీటు కోసం ఎదురవుతున్న గట్టి పోటీతో పులపర్తి ఇంకో సారి జెండా తిప్పేసే సూచనలు కనిపిస్తున్నాయి. దీని కోసం ఆయన రకరకాలా మార్గాలను అన్వేషిస్తున్నారు.అధికార వైసీపీలోకి వెళ్లేందుకు పులపర్తి ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌పై పోటి చేసి గెలిచిన గ్రంధి శ్రీనివాస్? మంత్రి పదవి దక్కలేదనే ఆవేదనలో ఉన్నారు. ఇప్పటికే ఆయన అనుచరగణం సమక్షంలోనే అధిష్ఠానంపై అసంతృప్తిని వెళ్లగక్కారాయన. ఇది కాస్త ఆయన సీటుకే ఎసరు పెట్టేలా ఉంది. మరోవైపు? భీమవరంలోని క్షత్రియ సామాజిక వర్గానికి ఆయనకి మధ్య దూరం పెరిగిందని ప్రచారంలో ఉంది. ఈ పరిస్థితుల్లో గ్రంధికి మళ్లీ టికెట్ దొరుకుతుందా? అనే చర్చ నడుస్తోంది. ఒక వేళ గ్రంధికి వైసీపీలో రెడ్ సిగ్నల్ పడితే? అక్కడ పాగా వేయాలన్నది పులపర్తి ప్లాన్ అట. గ్రంధికి ఎదురయ్యే పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకోవాలని పులపర్తి రామాంజనేయులు భావిస్తున్నారని భీమవరంలో టాక్.ఇటీవల కాలంలో టీడీపీ కార్యక్రమాలకు సైతం పులపర్తి దూరంగా ఉండడానికి పార్టీ మారే ఆలోచనే కారణమనే ప్రచారం జరుగుతోంది. మొత్తానికి కాంగ్రెస్, టీడీపీల తరఫున ఎమ్మెల్యేగా పని చేసిన పులపర్తి ఇప్పుడు తనకు ఎవరు అవకాశమిచ్చినా బలం నిరూపించుకోడానికి సిద్ధమౌతున్నట్టు ఓపెన్ ఆఫర్‌తో ఉన్నారట. అదే జరిగితే వచ్చే ఎన్నికల్లో భీమవరం టీడీపీ కుదుపు తప్పదనడంలో సందేహం లేదు.

## గోరంట్ల ఇష్యూతో తెరపైకి కులాలు

అనంతపురం, ఆగస్టు 12, ఏపీలో వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యవహారం మరో మలుపు తిరిగింది..ఆయన న్యూడ్ వీడియో కాల్ వ్యవహారం కాస్త?కులాల మధ్య కుంపటి రాజేసే పరిస్తితి వచ్చింది. మాధవ్ కు ఇప్పటివరకు సొంత పార్టీ నుంచి సపోర్ట్ రాలేదు?కానీ ఆయన సొంత సామాజికవర్గం కురుబ వర్గం నుంచి మద్దతు దక్కింది. వీడియో నిజమని తేలకుండా ఆయనని టార్గెట్ చేసి విమర్శించడంపై కురుబ వర్గం ఫైర్ అవుతుంది. పైగా ఇదంతా టీడీపీలోని కమ్మ వర్గం చేయిస్తుందని కురుబ వర్గం మండిపడుతుంది. అసలు చేసిన తప్పుని సమర్థించడమే కాకుండా?తమ వర్గంపై విమర్శలు చేయడం ఏంటని?కమ్మ వర్గం ఆందోళన కార్యక్రమాలు చేస్తుంది. ఇలా మాధవ్ న్యూడ్ వీడియో కాల్ వ్యవహారం కాస్త కులాల మధ్య రచ్చకు దారితీసింది.అయితే మాధవ్ న్యూడ్ వీడియో కాల్?కాదని క్లారిటీ ఇచ్చేసింది. ఇదే విషయాన్ని మాధవ్ కూడా చెప్పారు. తనపై టీడీపీ నేతలు కుట్ర చేశారని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశానని చెప్పారు. ఇక ఈ అంశంపై టీడీపీతో సహ ప్రతిపక్ష పార్టీలు మండిపడుతున్నాయి?ఎంపీని సస్పెండ్ చేయాలని, పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.ఇక ఈ వ్యవహారంపై వైసీపీ అధిష్టానం సైలెంట్ గా ఉంది..పైగా మాధవ్ కు సొంత పార్టీ నుంచి మద్ధతు దక్కలేదు. దీంతో ఆయనపై వేటు పడవచ్చని ముందు ప్రచారం జరిగింది. కానీ ఏమైందో ఏమో గాని?సడన్ గా మాధవ్ వ్యవహారంపై జగన్ సైలెంట్ అయినట్లు తెలిసింది. దీనికి కారణం కులాల సమీకరణే అని తెలుస్తోంది.రాయలసీమలో అతి పెద్ద సామాజికవర్గంగా ఉన్న కురుబలు ఇప్పుడు మాధవ్ కు మద్దతుగా నిలిచారు. ఇలాంటి సమయంలో మాధవ్ పై వేటు వేస్తే కురుబ వర్గం వైసీపీకి దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది..అందుకే మాధవ్ వ్యవహారంలో జగన్ ఆచి తూచి అడుగులేస్తున్నారని సమాచారం. మొత్తానికైతే మాధవ్ మ్యాటర్ కాస్త?కులాల మధ్య గొడవకు దారితీసింది.

## కందూరులో రెపరెపలాడిన జాతీయ జెండాలు




పుంగనూరు చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ సోమల మండలం మేజర్ పంచాయతీ కందూరు నందు జాతీయ జెండా శుక్రవారం రెపరెపలాడింది. స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వెయ్యి అడుగుల జాతీయ జెండాను గ్రామ వీధులలో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, వెలుగు సమాఖ్య సంఘం సభ్యులు అధికారులు, అనధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు మూడు కిలోమీటర్ల మేర జాతీయ జెండా వెంబడి నడిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి హాజరయ్యారు. పెద్దిరెడ్డి మాట్లాడుతూ భారతదేశ లౌకికవాదాన్ని చాటి చెప్పే విధంగా అన్ని మతాల, కులాలవారు జాతీయ జెండా వెంబడి నడిచి సంఘీభావం తెలపడం అభినందనీయం అన్నారు. మనకు స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావడం ఈ సందర్భంగా మహనీయులను చేసిన కృషినజ నెమరు వేసుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. నియోజకవర్గంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న 75 వసంతాల వజ్రోత్సవ వేడుకలను అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజలు సంయుక్తంగా నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు ఎంపీపీ ఈశ్వరయ్య మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు శివారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు నాగేశ్వరరావు, అమాస మోహన్లు, వైస్ ఎంపీపీలు ప్రభాకర్ , సయ్యద్ భాష సర్పంచులు, ఎంపీటీసీలు అధిక సంఖ్యలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బద్వేలు లో ఆజాదిక గౌరవ యాత్ర

బద్వేలు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం పిలుపుమేరకు, రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో శుక్రవారం బద్వేలులో ఆజాదిక గౌరవ యాత్రను కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించడం జరిగింది. ఈ యాత్రలో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి , బద్వేలు మాజీ ఎమ్మెల్యే కమలమ్మ లు మాట్లాడుతూ! స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యొక్క యాత్ర నిర్వహించడం జరుగుతోంది అని, ఈ యాత్ర ప్రతి జిల్లాలో 75 కిలోమీటర్లు నిర్వహిస్తున్నారని అందులో భాగంగా బద్వేల్ లో యాత్రను చేయడం జరిగింది అని వారు అన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారతదేశ ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులు గురిచేస్తూ, తదేకంగా నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేస్తూ నిరంకుశత్వాన్ని చాటుతుందని వారు అన్నారు. ఈ చర్యను భారత ప్రజలంతా గమనిస్తున్నారని, దీనిని పూర్తిగా చరమగీతం పాడే విధంగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తుందని, ఈ చర్యలు అన్నిటిని ప్రజలలోకి తీసుకు వెళ్లేందుకే ఈ యాత్రను చేస్తున్నామని , త్వరలో భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ కూడా ప్రజల్లో ఉంటారని, కాబట్టి కాంగ్రెస్ పార్టీ రాబోయే కాలంలో విజయ దుందుభి మోగిస్తుందని వారు అన్నారు. బద్వేల్ లో జరిగిన ఆజాదిక గౌరవ యాత్రలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్, పీసీసీ ఉపాధ్యక్షులు ప్రభాకర్, బద్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కమల్ ప్రభాస్, జిల్లా కార్యదర్శి డాక్టర్ అన్వర్, కాంగ్రెస్ నాయకులు బుడిగి శ్రీను, మాహీర్ , షామీర్ ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు ఫయాజ్, ముజాహిద్, ఫర్మాన్ అష్రఫ్ అలీ, ఆసిఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరూ కలిస్తూ ఇబ్బందే

విజయవాడ, ఆగస్టు 12, నెక్ట్స్ ఎన్నికల్లో టీడీపీతో గాని పవన్ కల్యాణ్ కలిస్తే?చాలామంది వైసీపీ ఎమ్మెల్యేలు డేంజర్ లో పడినట్లే అని చెప్పొచ్చు. ఇందులో ఏ మాత్రం డౌట్ లేదు?టీడీపీ-జనసేన పొత్తు ఉంటే వైసీపీ ఎమ్మెల్యేలకు రిస్క్ ఎక్కువ ఉంటుంది..ముఖ్యంగా కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల వైసీపీ ఎమ్మెల్యేలకు ఇబ్బంది. గత ఎన్నికల్లో జనసేన విడిగా పోటీ చేయడం వల్ల ఓట్లు చీలిపోయి?వైసీపీకి బెనిఫిట్ జరిగింది..అలాగే టీడీపీకి డ్యామేజ్ జరిగింది. కేవలం జనసేన ఓట్లు చీల్చడం వల్ల పలువురు వైసీపీ నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచారు.అలా ఓట్లు చీలడం వల్లే గెలిచిన వారిలో కన్నబాబు కూడా ఒకరు. ఈయన ప్రజారాజ్యం నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. 2009లో కూడా టీడీపీ-కాంగ్రెస్ పార్టీల మధ్య ఓట్లు చీలిపోవడం వల్ల?ప్రజారాజ్యం నుంచి కన్నబాబు ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2014లో ఇండిపెండెంట్ గా పోటీ చేసి బాగానే ఓట్లు తెచ్చుకుని మూడో స్థానానికి పరిమితమయ్యారు. 2019 ఎన్నికలొచ్చేసరికి కన్నబాబు?టీడీపీపై దాదాపు 8 వేల పైచిలుకు ఓట్లతో గెలిచారు.గత ఎన్నికల్లో జగన్ గాలిలో ఈ మెజారిటీ అనేది చాలా తక్కువ. కానీ ఈ ఓట్లు అయితే గెలవడానికి కారణం జనసేన ఓట్లు చీల్చడం. ఆ ఎన్నికల్లో కన్నబాబుకు దాదాపు 74 వేల ఓట్లు పడితే?టీడీపీకి 65 వేల ఓట్లు పైనే పడ్డాయి. ఇక ఇక్కడ జనసేనకు 40 వేల ఓట్లు పడ్డాయి. అంటే ఏ స్థాయిలో జనసేన ఓట్లు చీల్చిందో అర్థం చేసుకోవచ్చు. అదే టీడీపీ-జనసేన గాని అప్పుడే కలిసి పోటీ చేసి ఉంటే కన్నబాబు పరిస్తితి ఏమయ్యేదో ఊహించుకోవచ్చు..అలాగే ఆయనకు మంత్రి పదవి కూడా దక్కేది కాదు.జనసేన ఓట్లు చీలడం వల్ల ఎమ్మెల్యేగా గెలిచారు. అలాగే కొంతకాలం మంత్రిగా కూడా పనిచేశారు. ఇక నెక్ట్స్ కూడా రెండు పార్టీలు విడిగా పోటీ చేస్తే కన్నబాబుకు ప్లస్. అలా కాకుండా పవన్?టీడీపీతో కలిస్తే కన్నబాబుకు ౘ ా ౚ ౕ పడుతుంది?పైగా పొత్తు ఉంటే ఈ సీటు జనసేనకు దక్కొచ్చు.



## అప్పుడే మ్యాజిక్ ఫిగర్ లెక్కలు

విజయవాడ, ఆగస్టు 12,వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన పొత్తు ఉంటుందా? అంటే ఖచ్చితంగా ఉండే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తుంది?ఇప్పుడు ఏదో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సెపరేట్ గా రాజకీయం చేస్తున్నట్లు ఉన్నారు గాని?ఎన్నికల ముందు మాత్రం వీరు కలవడం గ్యారెంటీ అని తెలుస్తోంది. ఎందుకంటే వీరు విడివిడిగా పోటీ చేస్తే వారికే నష్టం?అదే కలిసి పోటీ చేస్తే బెనిఫిట్ ఉంటుంది. విడిగా పోటీ చేస్తే ఏం అయింది గత ఎన్నికల్లోనే రుజువైంది?ఓట్లు చీలిపోయి వైసీపీకి లబ్ది జరిగింది. ఈ సారి కూడా అలాగే జరిగితే?మళ్ళీ అధికారం వైసీపీదే?అందుకే వైసీపీని అధికారం నుంచి దూరం చేయడానికి బాబు-పవన్ పొత్తు దిశగానే ముందుకెళుతున్నట్లు తెలుస్తోంది. కాకపోతే పొత్తు ఉంటే పవన్ ని సీఎం అభ్యర్థిగా ప్రకటించాలని జనసేన డిమాండ్ చేస్తుంది?కానీ ఈ డిమాండ్ కు టీడీపీ ఏ మాత్రం ఒప్పుకోదు?అవసరమైతే సింగిల్ గానే పోటీ చేస్తామని అంటుంది. అయితే ఈ విషయంలో పవన్ కాస్త వెనక్కి తగ్గుతారనే తెలుస్తోంది.ఎందుకంటే జనసేన సింగిల్ గా పోటీ చేసి అధికారంలోకి రాలేదు..ఏదో సింగిల్ గా 10 లోపు సీట్లు మాత్రమే గెలుచుకోగలదని సర్వేలు చెబుతున్నాయి. అలాంటప్పుడు వైసీపీకి గాని, టీడీపీకి గాని మ్యాజిక్ ఫిగర్ సీట్లు రాకుండా ఉండవు. కాబట్టి జనసేన ఖచ్చితంగా పొత్తు ఉంటే లాభం ఉంటుంది..అటు పొత్తు వల్ల టీడీపీకి లాభమే.అయితే పొత్తు పొట్టుకుంటే సీఎం సీటు అడిగే అవకాశాలు పెద్దగా కనిపించడం లేదు. ఒకవేళ సీఎం సీటు అడిగితే?టీడీపీ పొత్తు పెట్టుకోదు. కాబట్టి పవన్ కు సీఎం అయ్యే అవకాశాలు ఏ మాత్రం లేవు. ఇక ఎమ్మెల్యేగా గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. కానీ ఒకవేళ అధికారంలోకి వస్తే మంత్రి పదవి కూడా తీసుకోరు?ఎందుకంటే ఒక సీఎం క్యాండిడేట్ మంత్రిగా చేయడం జరగని పని. కాబట్టి బాబు కోసం?పవన్ ఎమ్మెల్యేగానే ఉండిపోయే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి

## టీడీపీలో నల్లారి దూకుడు

తిరుపతి, ఆగస్టు 12, ఈ సారి ఎన్నికల్లో సత్తా చాటాలని చాలామంది టీడీపీ నేతలు తెగ కష్టపడుతున్నారు?గత ఎన్నికల్లో ఎదురైన ఘోర ఓటమికి బదులు తీర్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఈ సారి ఎలాగైనా వైసీపీకి చెక్ పెట్టి విజయం అందుకోవాలని అనుకుంటున్నారు. అయితే గత ఎన్నికల మాదిరిగా ఈ సారి జగన్ గాలి తక్కువ ఉండొచ్చు?అలాగే టీడీపీకి అనుకూల పవనాలు కూడా వీస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో ఖచ్చితంగా గెలిచి తీరాలని కొందరు టీడీపీ నేతలు కసిగా పనిచేస్తున్నారుఅలా ఈ సారి వదలకుండా గెలిచి తీరాలని పనిచేస్తున్న వారిలో మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి సోదరుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కూడా ఉన్నారు. 2014లో కిరణ్ పెట్టిన జై సమైక్యాంధ్ర పార్టీ నుంచి పోటీ చేసి?వైసీపీకి గట్టి పోటీ ఇచ్చి పీలేరు బరిలో ఓడిపోయారు. వైసీపీ తరుపున చింతల రామచంద్రారెడ్డి గెలిచారు. ఇక తర్వాత కిరణ్ రాజకీయాలకు దూరం జరగడంతో..కిషోర్ టీడీపీలోకి వచ్చేశారు.ఇదే క్రమంలో 2019 ఎన్నికల్లో పీలేరుబరిలోమరోసారిదిగి పరాజయం పాలయ్యారు. జగన్ వేవ్ లో వైసీపీ నుంచి మళ్ళీచింతల గెలిచేశారు. ఇక నెక్స్ట్ ఎన్నికల్లో ఈ ఇద్దరే మళ్ళీ ప్రత్యర్థులుగా బరిలో దిగబోతున్నారు. మరి ఈ సారి కూడా చింతలకు కలిసొస్తుందా? అంటే అబ్బే కష్టమే అని చెప్పాలి. ఇప్పటికే అధికార ఎమ్మెల్యేగా ఉన్న చింతలపై ప్రజల్లో సానుకూలత పెద్దగా కనిపించడం లేదు. అలాగే అధికారంలో ఉన్నా సరే పీలేరులో చేసిన అభివృద్ధి తక్కువే.అటు టీడీపీలో నల్లారి దూకుడుగా పనిచేస్తున్నారు?ఈ సారి ఎలాగైనా గెలవాలనే కసితో ముందుకెళుతున్నారు. ఇప్పటికే పీలేరులో కిషోర్ గెలుపుకు అనుకూల పరిస్తితులు ఉన్నాయి. ఇటీవల వస్తున్న సర్వేలు కూడా కిషోర్ కు అనుకూలంగానే ఉన్నాయి. అంటే ఈ సారి ఖచ్చితంగా కిషోర్ పీలేరులో పైచేయి సాధించే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికైతే ఈ సారి గెలిచే వరకు నల్లారి వదిలేలా లేరు.

## మేరీ మాత విగ్రహం ధ్వంసం

మచిలీపట్నంకృష్ణా జిల్లా మచిలీపట్నం లో దారుణం జరిగింది. క్రైస్తవులు పవిత్రం గా పూజించే మేరీమాత విగ్రహం ధ్వంసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఘటన ఎస్పీ కార్యాలయం పక్కన జరగడం గమనార్హం. గుర్తు తెలియను వ్యక్తులు ఘటనకు పాల్పడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అక్కడున్న సిసి కెమెరాల పూటేజీని పరిశలిస్తున్నారు. విషయం తెలిసిన క్రైస్తువులు భారీ సంఖ్యలో ఆసియం చర్చి దగ్గర భారీకు చేరుకున్నారు. పోలీసులు రంగంలోకి దిగిన డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలను రప్పించారు. ఆసియం చర్చి, పక్కనున్నసంస్థలలో సీసీ కెమెరాలు పని చేయడంలేదని సమాచారం.

## ఆదివారం ఎంఎంటీఎస్ సేవలు రద్దు

హైదరాబాద్, ఆగస్టు 12 ఉద్యోగుల నుంచి విద్యార్థుల వరకు అందరికీ అందుబాటులో ఉంటూ సురక్షితమైన ప్రయాణం అందిస్తున్న వాటిలో ఎంఎంటీఎస్ ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుందననడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే ఈ సేవలపై చాలా మంది ఆధారపడుతుంటారు. నగరం శివారుల నుంచి నగరంలోని అన్ని ప్రాంతాలకు సులభంగా చేరుకోవచ్చు. ఇదిలా ఉంటే నిర్వీరామంగా కొనసాగే ఈ సేవలు కొన్ని రోజుల్లో ఆపరేషనల్ కారణలతో నిలిచి పోతుంటాయి. ఈ క్రమంలోనే తాజాగా వచ్చే ఆదివారం కూడా పలు ఎంఎంటీఎస్ సేవలను రద్దు చేస్తూ దక్షిణ మధ్య రైల్వే నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా మొత్తం 34 సేవలు రద్దు కానున్నాయి. ఏయే రూట్స్‌లో రైళ్లు ఆగిపోనున్నాయి. .× లింగంపల్లి నుంచి హైదరాబాద్ వెళ్లే 47129, 47132, 47133, 47135, 47136, 47137, 47139, 47138, 47140 రైల్ సర్వీసులు నిలిచిపోనున్నాయి.× హైదరాబాద్ నుంచి లింగంపల్లి వెళ్లే 47105, 47109, 47110, 47111, 47112, 47114, 47116, 47118, 47120 రైళ్లు ఆగిపోనున్నాయి.× ఫలక్‌నుమా నుంచి లింగంపల్లి వెళ్లే 47153, 47164, 47165, 47166, 47203, 47220, 4710 రైళు సేవలు నిలిచిపోనున్నాయి.× లింగంపల్లి నుంచి ఫలక్‌నుమా వెళ్లే 47176, 47189, 47187, 47210, 47190, 47191, 47192 రైళ్లు ఆగిపోనున్నాయి.× వీటితో పాటు సికింద్రాబాద్ నుంచి లింగంపల్లి వెళ్లే 47150 రైలు, లింగంపల్లి నుంచి సికింద్రాబాద్ వెళ్లే 47195 రైలు సేవలు ఆగిపోనున్నాయి.




# ఎస్పీ ఫకీరప్పపై నెటజన్ల ట్రోల్

అనంతపురం, ఆగస్టు 12, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ వీడియో వివాదంలో ఎస్పీ ఫకీరప్ప కొత్త మలుపు తిప్పేశారు. ఈ మలుపు తిప్పి మాధవ్ వీడియో కాల్ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టేశానని ఆయన సంబరపడితే పడొచ్చు గాక.. కానీ ఆయన ఈ వ్యవహారంలో చూపిన అత్యుత్సాహం.. అధికార పార్టీనీ, ప్రభుత్వాన్నీ మరిన్ని చిక్కుల్లోకి నెట్టేసింది. తన నగ్న వీడియో కాల్ బయటపడగానే ఎంపీ మాధవ్ ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో తానే ఎస్పీకి ఫిర్యాదు చేశానని స్పష్టం చేశారు.మరి ఫకీరప్ప అదే అనంతపురం ఎస్పీ.. ఆ ప్రెస్ మీట్ చూడలేదో.. లేక మరచిపోయారో కానీ.. అసలు ఎంపీ తమకు ఫిర్యాదే చేయలేదనీ, మాధవ్ అభిమాని తమకు ఫిర్యాదు చేశారనీ చెప్పారు. ఏపీలో పోలీసులు బాధితుల ఫిర్యాదులనే పట్టించుకోరు..అటువంటిది ఎంపీ తరఫున ఎవరో ఫిర్యాదు చేస్తే ఆఘమేఘాల మీద దర్యాప్తు చేసి వీడియో ఒరిజినల్ కాదు అని తేల్చేశారా అని సామాన్య జనులు సైతం ఆశ్చర్యపోతున్నారు. ఇంకా అసలు వీడియో నిజమా? అబద్ధమా అని ఫోరెన్సిక్ నివేదిక రాకముందే, అది మార్ఫింగ్ కావచ్చంటూ ఎస్పీ ఎలా వ్యాఖ్యానించారని ప్రశ్నల బాణాలు సైతం సంధిస్తున్నారు. ఆ వీడియో ఫేక్. ఒరిజినల్ కాదని కనుగొన్నాం. మార్ఫింగ్, ఎడిటింగ్ జరిగి ఉండవచ్చు. వీడియో ఒరిజినల్ అని నిర్ధారించలేకపోతున్నాం. అసలు వీడియో దొరికేవరకూ ఏమీ చెప్పలేం. ఏం చేయలేం అని ఎస్పీ ఫకీరప్ప సెలవిచ్చారు. అక్కడితో ఊరుకోకుండా ఎంపీ గోరంట్ల మాధవ్ మీద ఎవరూ ఫిర్యాదు చేయలేదు. ఇంక దీనిపై విచారణ ఏమిటన్నట్లు మాట్లాడారు.అలాగే వీడియో ఒక వ్యక్తి చూస్తుండగా మూడో వ్యక్తి రికార్డు చేశారంటూ తన పరిశోధనను బయటపెట్టారు. ఈ ప్రకటన చేసింది ఒక సాధారణ ఎస్సైయో,సీఐయో కాదు అనంతపురం జిల్లా ఎస్పీ ఫకీరప్ప, ఐపిఎస్. నేను చెప్పేశాకా ఇక ఫోరెన్సిక్ నివేదికతో పనేముందన్నట్లు ఆయన చెప్పేశారు. ఎస్పీ ప్రెస్‌మీట్ ఇలా పూర్తయ్యిందో లేదో ఎంపీ ఎంపీ గోరంట్ల మాధవ్ అలా ఢిల్లీలో ప్రెస్‌మీట్ పెట్టి తనను తాను నిర్దోషిగా ప్రకటించుకుని తనకు తానే క్లీన్ చిట్ ఇచ్చేసుకున్నారు. ఇలా ఎస్పీ ప్రెస్‌మీట్ పెట్టడం, ఆ వెంటనే ఎంపీ మీడియా ముందుకు రావడం కాకతాళీయం అని ఎవరూ భావించడం లేదు. అంతా ఒక పక్కా ప్రణాళిక మేరకు జరిగిందన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. దీనితో ఎంపీ-ఎస్పీపై విపక్షాలు విమర్శలు గుప్పించారు. వీడియో వ్యవహారంపై అన్ని యాంగిల్స్‌లో విచారణ జరిపిస్తామని హోంమంత్రి ప్రకటించిన తర్వాత.. విచారణలో దోషి అని తేలితే చర్యలుంటాయని ప్రభుత్వ సలహాదారు సజ్జల ప్రకటించిన తర్వాత .. ఎస్పీ ఫకీరప్ప ప్రెస్‌మీట్ పెట్టి, అది ఒరిజినల్ వీడియో కాకపోవచ్చని చెప్పడం బట్టి, కేసును సమాధి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి.మాధవ్ తాను స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేశానని చెప్పిన తరువాత ఎస్పీ ఫకీరప్ప ఎంపీ ఫిర్యాదు చేయలేదనడం, హోంమంత్రి గోరంట్ల మాధవ్ వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించామని ప్రకటించిన తరువాత అటువంటిదేమీ జరగలేదని ఐపీఎస్ ఫకీరప్ప ఖండించడం ఈ అనుమానాలను మరింత పెంచుతున్నాయి. అన్నిటికీ మించి ఈ కేసులో ఫిర్యాదు చేసినదెవరన్న ప్రశ్నకు ఎంపీ గోరంట్ల మాధవ్, ఎస్పీ ఫకీరప్పలు చెప్పారు. ఇక హోంమంత్రి తానేటి వనిత ఎస్పీ ప్రెస్ మీట్ తరువాత ఏం మాట్లాడక పోవడాన్ని బట్టి ఆమెను ప్రభుత్వ 'పెద్దలు' బలవంతంగా సైలెంట్ చేశారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అసలు ఈ కేసులో ఫిర్యాదుదారు ఎవరన్నది ప్రశ్న. తానే ఎస్పీకి స్వయంగా ఫిర్యాదు చేశానని ఎంపీ ప్రెస్‌మీట్‌లో వెల్లడించారు. కానీ తాజాగా ఎస్పీ మాత్రం, ఎంపీ గారి అభిమాని ఫిర్యాదు చేశారని సెలవిచ్చారు. అంటే పోలీసులు ఎంపీ ఫిర్యాదును తీసుకోలేదా? అసలు బాధితుడే ఎంపీ అయినప్పుడు, ఆయన తనపై కుట్ర జరిగిందని ఫిర్యాదు చేస్తే ఆయన ఫిర్యాదును తీసుకోకుండా, అసలు కేసుకు సంబంధం లేని అభిమాని ఫిర్యాదును ఎలా పరిగణనలోకి తీసుకుంటారన్నది ఘనత వహించిన ఎస్పీ ఫకీరప్పగారే చెప్పాలి. అలాగే ఎంపీ చెప్పినట్లు ప్రెస్‌కౌన్సిల్, సుప్రీంకోర్టులో పిల్, అన్ని వ్యవస్థలకూ కొంపతీసి అదే అభిమానే ఫిర్యాదు చేసినట్లు భావించాలా? మరి కోర్టులో బాధితుల తరఫున అభిమానులు వేసే పిటీషను అంగీకరిస్తారా? ఈ ప్రశ్నలన్నిటికీ ఫకీరప్పగారే సమాధానం చెప్పాలి. ఎంపీ రఘురామకృష్ణంరాజును హైదరాబాద్‌లో చెరపట్టి, అమరావతికి తెచ్చినప్పుడు ఆయన సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న సీఐడీ, దానిని ఫోరెన్సిక్ పరీక్షకు పంపింది. మరి ఇప్పుడు ఎంపీ మాధవ్ సెల్‌ఫోన్ నుంచి బ్లూ వీడియో వచ్చిందన్న ఆరోపణలున్నప్పుడు.. రఘురామరాజు విషయంలో అనుసరించినట్లుగానే, మాధవ్ ఫోన్‌ను ఎందుకు స్వాధీనం చేసుకోలేదని నెటిజన్లు నిలదీస్తున్నారు. గోరంట్ల మాధవ్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, దానిని ఫోరెన్సిక్‌కు పంపిస్తే నిజా నిజాలు బయటకొస్తాయి కదా? అని నిలదీస్తున్నారు.అసలు ఎంపీ మాధవ్ వీడియో వ్యవహారంపై విచారణ చేయాలని మహిళా హక్కుల కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, డీజీపీకి రాసిన లేఖపై విచారణ మొదలయిందా? లేదా? అన్నది ఇంతవరకూ తేలలేదు. ఎంపీ అభిమాని ఇచ్చిన ఫిర్యాదుతోనే సరిపెడతారా? లేక కమిషన్ చైర్మన్ లేఖపై ప్రత్యేకంగా విచారణ చేస్తారా? అసలు ఇప్పటివరకూ ఏపీ పోలీసు శాఖ గానీ, డీజీపీ గానీ ఈ అంశంపై ఎందుకు స్పందించడం లేదని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.



# జర్నలిస్టుల క్రీడలను ప్రారంభించిన మంత్రి గుడివాడ

గాజువాక నిత్యం వృత్తి పరమైన సవాళ్లతో కూడిన ఒత్తిడిని ఎందుర్కొంటున్న జర్నలిస్ట్ లకు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖామత్యులు గుడివాడ అమర్నాథ్ అన్నారు. శుక్ర వారం హిందూస్తాన్ జింక్ క్రికెట్ గ్రౌండ్ లో గాజువాక జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసిఏషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ముందుగా జి జె స్ ఏ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గాజువాక జర్నలిస్టు క్రమ శిక్షణకు మారుపేరుగా కొనియాడారు. ఎంతో ఐక్యమత్యంతో వ్యవహరిస్తూ అందరినీ ఒకే వేదిక పైకి తీసుకు రావడం ఆనందదాయకమని ప్రశంసించారు. జర్నలిస్ట్ లకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, తనను ఈ కార్యక్రమంలో భాగస్వామిని చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గాజువాక మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడా పోటీల నిర్వాహకులను అభినందించారు. జర్నలిస్టులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని, ఆరోగ్యాన్ని కాపాడు కొనడానికి క్రీడలు దోహద పడతాయని అన్నారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట రామయ్య, జనసేన పిఎసి సభ్యులు కోన తాతారావు, కార్పొరేటర్లు భూపతిరాజు సుజాత, తిప్పల వంశీ రెడ్డి, కేబుల్ మూర్తి, 64 వార్డ్ ఇంఛార్జి ధర్మాల శ్రీనివాస్, గ్రౌండ్ ఇంఛార్జి పురుశోత్తమ రెడ్డి, ఆర్గనైజింగ్ చైర్మన్ భూపతిరాజు శ్రీనివాసరాజు, కమిటీ ప్రతినిధులు కాకినాడ ఈశ్వరరావు, పితాని ప్రసాద్, కోయిలాడ పరశురాం, మూల



గిరిబాబు, కృష్ణ, మూర్తి, శశి, ప్రకాష్, గోవింద్, శ్రీను, నాయుడు పాల్గొనగా జిల్లా వ్యాప్తంగా ఆరు క్రికెట్ టీమ్ లు పాల్గొన్నాయి.

## మంత్రి హరీశ్ రావు ఇంట్లో రాఖీ సంబురాలు

హైదరాబాద్ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ఇంట్లో రాఖీ సంబురాలు ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులతో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఇంటి వద్దకు చేరుకొని సందడి చేశారు. మంత్రి హరీశ్ రావుకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సోదర సోదరీమణుల మధ్య అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని, రాష్ట్ర ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.వనపర్తిలోని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రికి అయన అక్కలు అనసూయమ్మ, సుదర్శనమ్మ, పద్మమ్మ, చెల్లెలు శశిరేఖ రాఖీలు కట్టారు.

## లారీ ఢీకొని మహిళ మృతి

పల్నాడు పల్నాడు జిల్లా వినుకొండ మండలం లో లారీ. బైక్ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు, మరో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. వినుకొండ నుండి ద్విచక్ర వాహనం పై భార్య, భర్త, పాప వెళుతుండగా కోటప్ప నగర్ గ్రామ శివారు వద్ద వెనుక వస్తున్న లారీ, ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడం తో మహిళ అక్కడిఅక్కడే మృతి చెందింది. ఈ ప్రమాదంలో ఆమె భర్త కి పాపకి,తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను వినుకొండ లోని ఓ ఆస్పత్రికి తరలించారు.

# కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలి




బద్వేలు ప్రజలను చైతన్యవంతులు చేసి ప్రజల కు వినోదాన్ని అందించే కలను కళాకారులకు తగిన ప్రోత్సహం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్

ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కొరి గమ్ లక్ష్మీనారాయణ, నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు పి వెంకటరమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు బద్వేల్ పట్టణంలోని ప్రజానాట్యమండలి కార్యాలయంలో ఈనెల 13న జరుగు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి బద్వేలు ఏరియా మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , కళనే జీవనోపాధిగా మలుచుకుని ఊరు ,వాడ ప్రజలను ఉత్తేజంతో నింపే కళాకారులను విస్మరించడం దేశ ప్రగతికి అవరోధమని, కళాకారులకు తగిన ప్రోత్సాహం ఉపాధిని సాగుభూములు, ఇండ్ల స్థలాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని , తక్షణమే కళాకారులు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. కళాకారుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 13వ తేదీన జేవి భవనంలో మహాసభలు నిర్వహించబడుతున్నాయని, కావున, గాయకులు, నటులు రచయితలు, కవులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నాయకులు నాగేశం సనమల చెన్నయ్య వెంకటయ్య ప్రభాకర్ సుధాకర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## మేరీమాత విగ్రహం కూల్చిన దోషులను తక్షణమే అరెస్ట్ చేయాలి

మచిలీపట్నం జనసేన పార్టీ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి డిమాండ్ మచిలీపట్నంలో అతి పురాతనమైన ఆర్సీఎం చర్చిలో మేరీమాత విగ్రహాన్ని కూల్చివేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని కృష్ణాజిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి న్యాయవాది లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు. గురువారం రాత్రి జరిగిన ఈ సంఘటనపై శుక్రవారం లంకిశెట్టి మాట్లాడు తూ ఎంతోమంది పవిత్రంగా కొలిచే మేరీమాత విగ్రహాన్ని ఒక పథకం ప్రకారం కూల్చివేయటం అమానుషమని బాలాజీ అన్నారు. క్రైస్తవుల యొక్క మనోభావాలను దెబ్బ తినే విధంగా పథకం ప్రకారం అర్ధరాత్రి విగ్రహం కూల్చివేయటం దారుణం అన్నారు. చుట్టూ పోలీస్ స్టేషన్లు, ఎస్పీ కార్యాల యం, పోలీస్ క్వార్టర్స్ ఉన్న ఆర్సీఎం చర్చిలో ఈ సంఘటన జరగటం అత్యంత దురదృష్టకరమని బాలాజీ అన్నారు. కేవలం క్రైస్తవులను దళితులను టార్గెట్ చేసుకొని కొంతమంది స్వలాభాల కోసం చేస్తున్న ఈ విధమైన దుశ్చర్యలను రాజకీయాలకు అతీతంగా అందరూ ఖండించవలసిన అవసరం ఉందని బాలాజీ అన్నారు. ఇప్పటికే రంగంలో దిగిన పోలీసులు వేగవంతమైన దర్యాప్తు జరిపి నిజమైన దోషులను అరెస్టు చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు. క్రైస్తవ సోదరులందరూ సమవనయం పాటించి తిరిగి అదే స్థలంలో విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాలాజీ అన్నారు. అన్ని మతాలకు సంబంధించి పవిత్ర స్థలాలు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్తులో ఇటువంటి చట్టవ్యతిరేక చర్యలకు ఆస్కారం ఉండదని బాలాజీ అన్నారు

# నష్టాలు చూపించి ప్రైవేటీకరణ



విశాఖపట్నం విశాఖ స్టీల్ ప్లాంట్ పై కేంద్రం ఇప్పుడు మరో ఎత్తు గడ వేసిందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు.

ఉత్పత్తి తగ్గించి, నష్టాలు చూపి స్టీల్ ప్లాంట్ను ప్రైవేటీకరణ చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లను కొమ్ము కాస్తోందని విమర్శించారు. టీడీపీ మినీ మహానాడులో, వైసీపీ ప్లీనరీలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణకు వ్యతిరేకంగా ఎందుకు తీర్మానాలు చెయ్యలేదని ప్రశ్నించారు.ఎంపీ గోరంట్ల మాధవ్ రాసలీలల వ్యవహారంలో వైసీపీ ప్రభు త్వం ఉదాసీనంగా ఉందని రాఘవులు విమర్శించారు. ఎస్పీ మీడియా సమా వేశం దీనిని నిరుగార్చేలా ఉందన్నారు. గోరంట్ల విషయంలో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.ఫోరెన్సిక్ లాబ్కు రిపోర్ట్ లేకుండా,అది ఫేక్ అని ఎలా చెబుతారని ప్రశ్నించారు. దేశమంతా ఒకటే పన్ను, ఒకటే ఎన్నిక, ఒకటే మాట, అనే నియంతృత్వ ధోరణిలో వెళ్తోందని, అది దేశానికి ప్రమాదమని అన్నారు. ఉచితాలు సంక్షేమంపై చర్చ జరిగేలా కేంద్రమే చేస్తోందని ఆరోపిం చారు.చైనా దూకుడు,దేశ రక్షణ విషయంలో ప్రధాని మాటలపై తమకు నమ్మకం ఉందన్నారు. ఆజాద్ కా అమృత్ ఉత్సవ్ బదులు ఆజాద్ కా సంకల్ప ఉత్సవ్ నిర్వహించాలన్నారు. జగన్ సర్కార్ విపరీతమైన అప్పులు చేస్తోందని బీవీ రాఘవులు అన్నారు.

## ప్రకాశం బ్యారేజ్ నుంచి దిగువకు భారీగా వరద నీరు

తాడేపల్లి ప్రకాశం బ్యారేజి కి వరదనీరు పోటెత్తింది. నాగార్జున సాగర్ నుండి 4 లక్షల పై చిలుకు క్యూసెక్కుల నీరు చేరుకుంది.శుక్రవారం నీటిమట్టం మరింత పెరిగింది. ఇప్పటికే లోతట్టు ప్రాంతాల ప్రజల ను అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచనలు చేసారు. దిగువ గ్రామాల ప్రజలను మైకుల ద్వారా వాలంటీర్స్ సచివాలయ సిబ్బందితో ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు. పులిచింతల నుంచి 3.74 లక్షల క్యూసెక్కుల వరద నీరు బ్యారేజ్ కు రాగా.3.67 లక్షల క్యూసెక్కుల వరద నీటిని 70 గేట్లు ఎత్తి సముద్రంలోకి వరద నీటిని విడుదల చేసారు. తాడేపల్లి తహసిల్దార్ కార్యాలయం కార్పొరేషన్ అధికారులు ఇరిగేషన్ అధికారులు, పోలీసు యంత్రాంగం అప్రమత్రమై ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు

## మహానంది మండలంలో రైలు కిందపడి యువకుడు మృతి.



మహానంది( విభారె) మహానంది మండలం నందిపల్లి గ్రామం సమీపంలో రైలు కింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్నారు. మృతి చెందిన యువకుడు బండి ఆత్మకూరు మండలం ఏ. కోడూరు గ్రామానికి చెందిన జమాల్ భాష కుమారుడు యుసొబ్ (22)గా పోలీసులు గుర్తించారు. పోలీసుల కథనం మేరకు శుక్రవారం మహానంది మండలం నంది పల్లె రైల్వే స్టేషన్ సమీపంలో తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో యువకుడు రైలు కిందపడి చనిపోయాడు. ఇంట్లో తల్లిదండ్రులతో గొడవపడి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని నంద్యాల రైల్వే ఎస్సై సి. నాగరాజు తెలిపారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని పోలీసులు తెలిపారు.

## ఏపిఎమ్ వెంకట్ రావు ఆధ్వర్యంలో 75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



తిరుపతి ( విభారె) :వాకాడు మండలం వాకాడు లోని వెలుగు కార్యాలయంలో గురువారం ఏపిఎమ్ వెంకట్ రావు ఆధ్వర్యంలో 75 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్వాతంత్ర్యంవచ్చి75సంవత్సరాలు పూర్తియిన సందర్భం గా చేపట్టిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఏపీఎం వెంకట్రావు తెలియజేశారు.ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాల్లో భాగంగా "హర్ ఘర్ తిరంగా" ప్రతి ఇంట్లో జండా పండగ జరుపుకోవాలని తెలిపారు. అందులో భాగంగానే ఒకటో తారీకు నుంచి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. 12 తేదీనుండి ర్యాలీలు నిర్వ హించడం జరుగుతుందన్నారు, ఆగస్టు 15వ తేదీ జండా ఎగర వేసిపలుకార్యక్రమాలుజరుపుతామనితెలియజేశారు. ప్రతి పొదుపు సభ్యురాలు ఇంటి మీద జెండాజరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో సీసీ రమణయ్య ,భాస్కర్ పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కోటమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం..

తిరుపతి( విభారె) : కోట మండలం,కోటగ్రామంలో వెలసియున్న శ్రీశ్రీ కోటమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో శ్రీ షిరిడీ సాయి అక్షయ సేవాసమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ షిరిడీ సాయి అక్షయ సేవాసమితి అధ్యక్షుడు అల్లం రమణయ్య మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో, ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి రెడ్డి జగన్మోహన్ రెడ్డి సహకారంతో జరుగుతున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి ఆదరణ వస్తుందని చెప్పారు. భక్తులు స్వచ్ఛందం ముందుకొచ్చి దాతృత్వాన్ని అందిస్తున్నారని తెలిపారు. ఈ వారం ఉభయ దాతలుగా నాగిశెట్టి బాలకృష్ణయ్య జ్ఞాపకార్థంగా ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కుమారులు కోట గ్రామానికి చెందిన నాగిశెట్టి ప్రసాద్ , నాగిశెట్టి మోహన్ లు వ్యవహరించారు అనీ తెలిపారు .శ్రావణమాసంలోని మూడవ శుక్రవారం సందర్భంగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. అమ్మవారి దర్శనార్థం ఆలయానికి వచ్చిన సుమారు 700 మంది భక్తులు ఈ అన్నప్రసాదన్ని వినియోగించుకున్నట్లు చెప్పారు.అనంతరం ఉభయదాతలు నాగిశెట్టి ప్రసాద్ , నాగిశెట్టి మోహన్ లను ఆలయధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి – లక్ష్మీకవిత దంపతుల సమక్షంలో ఆలయ సంప్రదాయం ప్రకారం సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల సుబ్బయ్య, నిరంజన్ రెడ్డి, వాకా విజయ భాస్కర్ రెడ్డి, దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, గాది భాస్కర్, మీజూరు మల్లికార్జునరావు, రాయపు సుబ్రహ్మణ్యం, గునుపూడి ఆనంద్ , బల్లవోలు సుధాకర్ స్వామి, నారాయణ రెడ్డి, శ్రీరాం సుధాకర్, ఉద్దండి ధనుంజయ్య ఆచారి, వెంపులూరు బాబూరావు, ట్రస్ట్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## సీనియర్ పాత్రికేయులు ఆదినారాయణ గుండెపోటుతో మృతి

### పలువురు ప్రముఖుల సంతాపం

నంద్యాల - ( విభారె) బనగానపల్లె సీనియర్ పాత్రికేయులు వార్తా బనగానపల్లె ఆర్సి ఇన్చార్జి కేతం ఆదినారాయణ(56)గుండెపోటుతో మృతి చెందారు. శుక్రవారం సీనియర్ జర్నలిస్ట్ ఆదినారాయణ మృతి వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ ఆదినారాయణ మృతి తీరని లోటు అని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సోదరులు బీసీ తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి లు ఆదినారాయణ మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూఆదినారాయణ మృతి చెందడం తమ కుటుంబానికి తీరని లోటు అని, బీసీ కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉంటూ,. జర్నలిస్టుగా విధి నిర్వహణలో అంకితభావంతో ఉండేవారని తెలిపారు . సీనియర్ జర్నలిస్ట్ ఆదినారాయణ మృతి జర్నలిస్టులకు తీరణి లోటు- సినియర్ జర్నలిస్టు, వార్త బనగానపల్లె ఆర్ సి ఇన్చార్జి ఆదినారాయణ (56)మృతి జర్నలిస్ట్ లోకానికి తీరని లోటు అని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు మద్దయ్య యాదవ్ బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులు గుండం సర్వేశ్వర్ రెడ్డితెలిపారు. ఆదినారాయణ మృతదేహానికిఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు మద్దయ్య యాదవ్,



బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులు గుండం సర్వేశ్వర రెడ్డి ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, పకీరప్ప నాయుడు, సీనియర్ జర్నలిస్టులు వెంకటేశ్వర్లు, వెంకట రాముడు, రఘురామిరెడ్డి, జర్నలిస్టులు చంద్రశేఖర్, చెన్నయ్య , మధు, సుధాకర్ ,షాషావలి, శ్రీకాంత్, సయ్యద్ హుస్సేన్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆదినారాయణ మృతికి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుగా దాదాపు 24 సంవత్సరాలు పనిచేశారని, జర్నలిస్టుగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినట్లు తెలిపారు .ఆయన మృతి జర్నలిస్టులకు తీరని లోటు అన్నారు. బలిజ సంఘం నాయకులు కిషోర్ కుమార్, రామ సుబ్బారెడ్డి, వివిధ సంఘాల నాయకులు ప్రముఖులు ఆదినారాయణ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఆత్మకూరు పట్టణంలో 3 వందల అడుగుల జాతీయ జండాతో భారీ ర్యాలీ.





ఆత్మకూరు - ( విభారె) : నంద్యాల జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీలో శుక్రవారం స్వతంత్ర దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పోలీసు శాఖ, శ్రీ నారాయణ విద్యా విహార్ పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు అందరూ కలిసి సంయుక్తంగా సుమారు 3 వందల అడుగుల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ నిర్వహించారు. నారాయణ విద్యా విహార్ పాఠశాల ముంగిట మండల విద్యా శాఖ అధికారి (ఎమ్.ఈ.ఓ) జానకిరామ్ ఆకుపచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.కర్నూలు - గుంటూరు జాతీయ రహదారి మీదుగా జాతీయ గీతాన్ని ఆలాపిస్తూ వందేమాతరం స్లోకన్లతో భరతమాతను స్మరించుకుంటూ అట్టహాసంగా ర్యాలీ నిర్వహించారు. ముఖ్యంగా సుమారు 300 అడుగుల జాతీయ జెండా, నారాయణ పాఠశాల విద్యార్థుల వందేమతరం స్లోకన్లు, విద్యార్థినీయుల భరతమాత అలంకరణ పట్టణ ప్రజలను విశేషంగా ఆకర్షించింది. స్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ దుద్యాల రస్తా, అంబేద్కర్ సెంటర్, గౌడ్ సెంటరు , నంద్యాల టర్నింగ్, ఇలా ఆత్మకూరు పట్టణంలోని సుమారు అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం ఎస్సై హుస్సేన్ భాషా , బిజెపి నాయకురాలు షబానా, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ ఆసియా మారుఫ్, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ రషీద్ , స్టేట్ బ్యాంకు బజార్ బ్రాంచ్ మేనేజర్ కృష్ణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం కార్యక్రమానికి సహకరించిన అందరికీ నారాయణ విద్యా విహార్ స్థాపకుడు గంజి రాజశేఖర్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## టీకా వికటించి కోడె దూడ మృతి వద్ద రోధిస్తున్న బాధిత రైతు కుటుంబీకులు చాగలమర్రి

- చాగలమర్రి మండలం లోని ముత్యాలపాడు గ్రామంలో గొంతు వాపు వ్యాధి నిరోధక టీకా వికటించి 3 నెలల వయస్సు గల కొడె దూడ మృతి చెందినట్లు బాధిత రైతు తుపాకుల నర్సయ వాపోయారు. ఈ దూడెను అల్లారు ముద్దుగా పెంచుకోవడం తో అది చనిపోగానే కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించడం పలువురుని కలచి వేసింది.గ్రామస్థులు,బాధితుడు తెలిపిన వివరాల మేరకు తమ మూడు కోడె దూడలకు పశు వైద్యాధికారి లేకుండా టీకాలు వేయడం వద్దంటున్న గ్రామ సచివాలయాల పశు సంవర్ధక



శాఖ సహాయకులు వినకుండా టీకాలు వేసారన్నారు.ప్రస్తుతం చనిపోయిన కోడె దూడ టీకా వేసిన కొద్ది సేపటికే రక్తం,పాలు కక్కుతుండటంతో ఈ విషయాన్ని టీకాలు వేసిన వారికి చెప్పిన పట్టించు కోకుండా వెళ్ళి పోయారని బాధిత రైతు వివరించారు.కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న సమయంలో గోపాలమిత్ర వచ్చి చికిత్స చేసిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.పశు వైద్యాధికారి పర్యవేక్షణ లేకుండా అనుభవం లేని వీరు టీకాలు ఎలా వేస్తారని,వీరి నిర్లక్ష్యంతోనే దూడ మృతి చెందిందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం పై మండల పశువైద్యాధికారి సాయిబాబా ను వివరణ కోరగా టీకా వేసిన సమయంలో దూడ భయాందళోనకు గురై కాని,అనారోగ్యం కారణమై ఉండవచ్చున్నారు.

## మల్లన్న సేవలో మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి



శ్రీ శైలం - ( విభారె) - శ్రావణమాసం సందర్భంగా శ్రీశైల క్షేత్రం లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ను శుక్రవారం నాడు మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి సత్యేంద్ర కుమార్ సింగ్ కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వీరు ముందుగా స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు ఆలయ ప్రధాన రాజగోపురం కృష్ణదేవరాయ గోపురం వద్దకు చేరుకున్నారు. వీరిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న ఉబయ దేవాలయాల ప్రధాన అర్చకులు వేదపండితులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత మల్లికార్జున స్వామి వారికి అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆ తర్వాత అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని వేద పండితులు వేద ఆశీర్వచనం మండపంలో ఆశీర్వచనం చేసి వస్త్రాలను ప్రసాదాలను అందజేయడం జరిగింది అని అధికారులు తెలిపారు.

## లింగాల గ్రామంలో ఘనంగా మోహరం వేడుకలు

పాములపాడు:( విభారె) --నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని పాములపాడు మండలం లింగాల గ్రామంలో ఘనంగా మొహరం వేడుకలు కోరిన కోర్కెలను తీర్చే కడప బాదుల్లా స్వామి మొక్కులు తీర్చుకున్న భక్తులు తెలుగు రాష్ట్రాల్లో హంగామా అంతా ఇంతా కాదు . పీర్ల చావిడి ముందు ఉండే అగ్ని గుండం చుట్టూ కాళ్ళకు గజ్జెలు కట్టుకొని డప్పులు మోగుతుండగా రాగయుక్తంగా పాటలు పాడుతారు. ఇలా చేయడం వల్ల గ్రామాలలో సుఃఖ శాంతులు వర్ధిల్లుతాయని గట్టి నమ్మకం, పీర్ల పండుగను హిందూ ముస్లిం సామరస్య ప్రతీకగా పండుగను జరుపుతారు.

## వెంకన్నపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం..



తిరుపతి।కోట ( విభారె) :కోట మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో శుక్రవారం గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాద్ రావు పాల్గొన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదని గడపగడపకు వెళుతూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆదరించాలని ఆయన కోరారు. అంతేకాకుండా వాలెంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అయన ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సంపత్ కుమార్ రెడ్డి. కోట బిట్ 2 ఎంపీటీసీ. ఎస్ కే మొబీన్ భాష. వెంకన్నపాలెం ఎంపీటీసీ రాజేశ్వరమ్మ. కోట తాసిల్దార్ పద్మావతి. ఎంపీడీవో భవాని. సెక్రెటరీ శ్రీలక్ష్మి. సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు..

## ఆమ్ ఆద్మీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కోడివాక చందుకు అభినందనల వెల్లువ.



తిరుపతి ( విభారె) : గూడూరు నియోజకవర్గం వాకడు మండలం లో కోడివాక చందు కు పదవి రావటం తో అభిమానులు పలు చోట్ల సేవ కార్యక్రమాలు చేశారు. వాకాడు గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు,గర్భిణీలకు పండ్లు, స్వీట్స్ పంచారు.చర్చి దగ్గర లో బాణసంచ కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అప్పంగారి జైపాల్ మాట్లాడుతూ కోడివాక చెందు కు అభినందనలు తెలియజేసారు.కోడివాక చందు పట్టు విడవని విక్రమార్కుడని. అనుకున్నది సాధించే వరకు నిద్రపోడని, మేమందరం కలసి రానున్న రోజుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ కి విజయాన్ని చేకూరుస్తామని అప్పంగారి జైపాల్ తెలియజేసారు.గూడూరు లో ఆమ్ ఆద్మీ పార్టీ 2024 లో గెలవబోతుందని తెలిపారు.మంచి పాలన కోరుకొనే వారు పార్టీ లో సభ్యత్వం తీసుకోవాలని జైపాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో భాను, ప్రభాకర్, నరేష్, ఏడుకొండలు మరికొందరు ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వామి అమ్మవార్లకు ఉయ్యాల సేవ



శ్రీశైలం( విభారె) - లోక కల్యాణం కోసం శ్రీశైల దేవస్థానం నిర్వహించే పూజలలో బాగంగా శ్రీశైల క్షేత్రం లోని స్వామి అమ్మవార్లకు లోక కల్యాణం కోసం పౌర్ణమిని పురస్కరించుకొని దేవస్థానం శుక్రవారం నాడు ప్రత్యేక ఉయ్యాల సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ప్రతి శుక్రవారం మరియు పౌర్ణమి మూల నక్షత్రం రోజులలో ఈ ఉయ్యాల సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది లక్ష కుంకుమార్చన తర్వాత ఉయ్యాల సేవను జరిపించారు ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణం నిరసిస్తూ అర్చకస్వాములు సేవ సంకల్పాన్ని పట్టించారు తర్వాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ నిర్వహించారు అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఉయల సేవలో ఏర్పాటుచేసి విశేష కార్యక్రమాలు పూజలు నిర్వహించారు. అదేవిధంగా క్షేత్రం లోని గ్రామ దేవత అయిన అంకాలమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు ,పుష్పాలంకరణ పుష్పార్చన పూజలు నిర్వహించారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190